# శ్రీ శ్యామలా దండకం

## shrI shyAmalA daNDakam

Shlokas in Telugu

With Telugu Meanings

Complete Playlist:

https://bit.ly/tsc-sdm

Explore the World of Sanskrit Language and Literature:

www.youtube.com/c/thesanskritchannel

Patron Sponsorship and Support:

www.patreon.com/thesanskritchannel

ఓం శ్రీ మాత్రే నమః

AUM shrI mAtre namaH

శ్రీ మాతకు నమస్కారములు

॥ అథ శ్రీ శ్యామలా దండకం ॥

atha shrI shyAmalA daNDakam

ఇక ఇప్పుడు శ్రీ శ్యామల దండకం

॥ ధ్యానమ్ ॥

dhyAnam

ధ్యానము

మాణిక్యవీణాముపలాలయన్తీం
మదాలసాం మఞ్జుల-వాగ్విలాసామ్ ।
మాహేన్ద్రనీల-ద్యుతి-కోమలాఙ్గీం
మాతఙ్గకన్యాం మనసా స్మరామి ॥౧॥

mANikyavINAmupalAlayantIM

madAlasAm manjulavAgvilAsAm

mAhEndranIladyutikOmalAngIM

mAtaNgakanyAm manasA smarAmi

రత్నాలు పొదిగిన వీణను మెల్లగా మీటుతూ,

ప్రశాంతమైన మైమరపుతో, చల్లని మాటల నేర్పరియైన,

నీలమణిలాగా మెరుస్తున్న మృదువైన అవయవాలు కలదైన

ఆ మతంగ ఋషి కుమార్తెను నా మనస్సులో స్మరిస్తున్నాను!

చతుర్భుజే చన్ద్రకలావతంసే

కుచోన్నతే కుఙ్కుమరాగశోణే ।

పుణ్డ్రేక్షు-పాశాఙ్కుశ-పుష్పబాణ-

హస్తే నమస్తే జగదేకమాతః ॥౨॥

chaturbhujE chandrakalAvataMsE

kuchOnnatE kunkumarAgashONE

puNDrEkShu-pAshAnkusha-puShpabANa-

hastE namastE jagadEkamAtaH

ఓ నాలుగు భుజాల తల్లీ, నీ కిరీటంపై చంద్రవంకను ధరించినదానా,

ఎత్తైన వక్షోజాలతో, కుంకుమ వంటి ఎరుపుతో,

చెరకు విల్లు, పాశము, అంకుశము, పుష్పబాణాలు

నీ చేతులలో ధరించిన దానా, జగదేకమాత, నీకు నమస్కారములు!

॥ వినియోగః ॥

viniyogaH

వినియోగము

మాతా మరకతశ్యామా

మాతఙ్గీ మదశాలినీ ।

కుర్యాత్ కటాక్షం కల్యాణీ

కదంబవనవాసినీ ॥3॥

mAtA marakatashyAmA

mAtangI madashAlinI

kuryAt kaTAkShaM kalyANI

kadaMbavanavAsinI

మరకత మణి యొక్క  నలుపుతో ఉన్న ఆ తల్లి,
మతంగ ముని కుమార్తె, మదమున విరాజిల్లు దేవత,
ఆ కళ్యాణవతి తన కటాక్షమును ప్రసరింపు గాక,
ఆ కదంబ వృక్షపు వనమునందు నివసించు మాత!

॥ స్తుతి ॥

stutiH

స్తుతి

జయ మాతఙ్గతనయే
జయ నీలోత్పలద్యుతే ।
జయ సంగీతరసికే
జయ లీలాశుకప్రియే ॥౪॥

jaya mAtangatanayE

jaya nIlOtpaladyutE

jaya saMgItarasikE

రాజిల్లు! ఓ మతంగ ముని కూతురా!

రాజిల్లు! ఓ నల్ల కలువల ప్రకాశము కలదానా!

రాజిల్లు! ఓ సంగీతమును ఆనందించు తల్లీ!

రాజిల్లు! ఓ దివ్య-రాచిలుక  ప్రియమైన తల్లీ!

|| దండకం ||

daNDakam

దండకము

జయ జనని

jaya janani

రాజిల్లు! ఓ తల్లీ!

సుధాసముద్రాన్తరుద్యన్మణిద్వీప-సంరూఢ-బిల్వాటవీమధ్య-
కల్పద్రుమాకల్ప-కాదమ్బకాన్తార-వాసప్రియే

sudhAsamudrAntarudyanmaNidvIpa-saMrUDha-bilvATavImadhya-kalpadrumAkalpa-kAdambakAntAra-vAsapriyE

అమృతమనే సముద్రంలో, రత్నాలతో మెరుస్తున్న ద్వీపంలో, పెద్ద బిల్వ వృక్షాల అరణ్యంలో, కదంబ, కల్పవృక్షాలతో నిండిన దట్టమైన అరణ్యంలో  నివసించడానికి ఇష్టపడే ఓ తల్లీ...

కృత్తివాసప్రియే

kRttivAsapriyE

ఆ చర్మాన్ని ధరించే స్వామిని ప్రేమించే మాత...

సర్వలోకప్రియే

sarvalOkapriyE

సకల జగత్తులూ ప్రియమైన తల్లీ...

సాదరారబ్ధ-సంగీత-సంభావనా-సంభ్రమాలోల-నీపస్రగాబద్ధ-చూలీసనాథత్రికే

sAdarArabdha-saMgIta-saMbhAvanA-saMbhramAlOla-nIpasragAbaddha-chUlIsanAthatrikE

ఓ తల్లీ, నీ గౌరవార్థం ప్రదర్శించబడే సంగీతాన్ని ఆస్వాదిస్తూ నీ తల ఊపినప్పుడు, నీపా పూల మాలలతో చుట్టిన, ముమ్మార్లు నేసిన కదిలే కొప్పు కలదానా...

సానుమత్పుత్రికే

sAnumatputrikE

లోయల ప్రభువైన హిమవంతుని కుమార్తె అయిన ఓ తల్లీ...

శేఖరీభూత-శీతాంశురేఖా-మయూఖావలీబద్ధ-సుస్నిగ్ధ-నీలాలకశ్రేణి-శృంగారితే

shEkharIbhUta-shItAMshurEkhA-mayUkhAvalIbaddha-susnigdha-nIlAlakashrENi-shRMgAritE

నీ కిరీటముపై ఉన్న నెలవంక యొక్క చల్లని కిరణాలతో ప్రకాశిస్తూ, తేమతో కూడిన నల్లటి నీ కురుల శ్రేణితో అందంగా అలంకరించబడిన ఓ తల్లీ...

లోకసంభావితే

lOkasaMbhAvitE

లోకులందరిచే  పూజింపబడే ఓ తల్లీ...

కామలీలా-ధనుస్సన్నిభ-భ్రూలతాపుష్ప-సన్దోహ-సన్దేహకృల్లోచనే

kAmalIlA-dhanussannibha-bhrUlatApuShpa-sandOha-sandEhakRllOchanE

మన్మథుని ప్రేమ విల్లులాగా ప్రకాశిస్తున్నట్లుగా ఉన్న నీ లత వంటి కనుబొమ్మల నుండి వికసించిన పుష్పాల గుత్తులేమో అన్నట్టుగా ఉన్న కన్నులు కలిగిన ఓ తల్లీ...

వాక్సుధాసేచనే

vAksudhAsEchanE

అమృతము వంటి వాక్కును పెంపొందించే మాత...

చారుగోరోచనాపఙ్క-కేలీలలామాభిరామే

chArugOrOchanApanka-kElIlalAmAbhirAmE

అందమైన సువాసనల ముద్దతో చేసిన నీ నుదుటిపై
మంత్రముగ్ధులను చేసే అందమైన  తిలకం కలిగిన ఓ తల్లీ...

సురామే

surAmE

పరమ ప్రీతికరమైన ఓ తల్లీ...

రమే

ramE

తన అంతరాళంలో  ఆనందించే ఓ దేవత...

ప్రోల్లసద్బాలికా-మౌక్తికశ్రేణికా-చన్ద్రికామణ్డలోద్భాసి-లావణ్య-గణ్డస్థలన్యస్త-కస్తూరికాపత్రరేఖా-సముద్భూత-సౌరభ్య-సంభ్రాన్త-భృఙ్గాంగనాగీత-సాన్ద్రీభవన్మన్ద్రతన్త్రీస్వరే

prOllasadbAlikA-mauktikashrENikA-chandrikAmaNDalOdbhAsi-lAvaNya-gaNDasthalanyasta-kastUrikApatrarEkhA-samudbhUta-saurabhya-saMbhrAnta-bhRngAMganAgIta-sAndrIbhavanmandratantrIsvarE

నీ మెడపై చంద్రబింబముల వరుసలా ప్రకాశిస్తున్న చిన్ని ముత్యాల వెలుగులో  కాంతిమయమైన నీ అందమైన బుగ్గలపై అలంకరింపబడిన కస్తూరి రేఖల నుండి వెలువడే సువాసనకు ఆడ తుమ్మెదలు చేసే తీవ్రతర నాదముల వంటి సున్నితమైన వీణ తీగల ధ్వనులు పలికించే ఓ దేవీ...

సుస్వరే

susvarE

అందమైన స్వరముల తల్లీ...

భాస్వరే

bhAsvarE

ప్రకాశవంతమైన రూపము కలిగిన తల్లీ...

వల్లకీవాదన-ప్రక్రియాలోల-తాలీదలాబద్ధ-
తాటఙ్కభూషావిశేషాన్వితే

vallakIvAdana-prakriyAlOla-tAlIdalAbaddha-
tATankabhUShAvishEShAnvitE

నీ వీణను మ్రోగించే ప్రక్రియకు లయబద్ధంగా ఊగుతున్న తాటి
ఆకుల లేత రెమ్మలు పొదిగిన చెవిపోగులతో
అలంకరింపబడిన ఓ దేవీ...

సిద్ధసమ్మానితే

siddhasammAnitE

సిద్ధులచే పూజింపబడే ఓ దేవత...

దివ్యహాలా-మదోద్వేల-హేలాలసచ్చక్షురాన్దోలనశ్రీ-సమాక్షిప్త-
కర్ణైకనీలోత్పలే

divyahAlA-madOdvEla-hElAlasachchakShurAndOlanashrI-samAkShipta-karNaikanIlOtpalE

నీ చెవిని అలంకరిస్తున్న నీలికమలాలు నీ ఆనందపు మైకంలో ఊగుతుండగా వాటి అందాలను సైతం ఓడించగలిగిన చెవుల చివర్ల వరకు ఆడే కనులు కలిగిన దానా...

నిర్మలే

nirmalE

ఎటువంటి మలినములూ లేని తల్లీ...

పూరితాశేషలోకాభివాఞ్ఛాఫలే

pUritAshEShalOkAbhivAnChAphalE

ఈ ప్రపంచంలోని ప్రతి జీవి కోరికలన్నింటినీ తీర్చే ఓ దేవత...

శ్రీఫలే

shrIphalE

శుభ ఫలములనిచ్చే ఓ తల్లీ...

స్వేదబిన్దూల్లసత్-ఫాలలావణ్య-నిష్యన్ద-సన్దోహ-
సన్దేహకృన్నాసికామౌక్తికే

svEdabindUllasat-phAlalAvaNya-niShyanda-sandOha-
sandEhakRnnAsikAmauktikE

నీ అందమైన నుదుటిపైనుండి జారిన మెరుస్తున్న చెమట బిందువేమో అన్న సందేహాన్ని రేకెత్తించే స్వచ్ఛమైన తెల్లని ముత్యము పొదిగిన ముక్కెర కలదానా...

సర్వమన్త్రాత్మికే

sarvamantrAtmikE

అన్ని మంత్రముల స్వభావమూ నీవే అయిన తల్లీ...

సర్వసిద్ధ్యాత్మికే

sarvasiddhyAtmikE

అన్ని సిద్ధుల స్వభావమూ నీవే అయిన తల్లీ...

కాలికే

kAlikE

ఈ సృష్టిలోని విస్తారమైన శూన్యతను వ్యక్తీకరించే ఓ దేవత...

ముగ్ధమన్దస్మితోదార-వక్త్రస్ఫురత్-
పూగకర్పూరతాంబూలఖణ్డోత్కరే

mugdhamandasmitOdAra-vaktrasphurat-
pUgakarpUratAMbUlakhaNDOtkarE

మంత్రముగ్ధులను చేసే నీ ముఖము పై, సౌమ్యమైన,
ఉదారమైన చిరునవ్వును కలిగి, ఆ ముఖమునందు వక్క,
కర్పూర ఖండాలు ఇమిడి ఉన్న తమలపాకుల తాంబూలాన్ని
ఆస్వాదిస్తున్న తల్లీ...

జ్ఞానముద్రాకరే

jnAnamudrAkarE

చేత జ్ఞాన ముద్రను ధరించిన తల్లీ...

సర్వసమ్పత్కరే

sarvasampatkarE

సకల సంపత్తులనూ ప్రసాదించే ఓ దేవత...

పద్మభాస్వత్కరే

padmabhAsvatkarE

తామరపువ్వులా ప్రకాశించే చేతులు కలిగినదానా...

శ్రీకరే

shrIkarE

సిరులను చేకూర్చు తల్లీ...

కున్దపుష్పద్యుతి-స్నిగ్ధదన్తావలీ-నిర్మలాలోలకల్లోల-సమ్మేలన-
స్మేర-శోణాధరే

kundapuShpadyuti-snigdhadantAvalI-nirmalAlOlakallOla-sammElana-smEra-shONAdharE

మల్లె మొగ్గల మెరుపుతో తడిబారిన నీ పలువారసల స్వచ్ఛమైన తెల్లదనం, నీ చిరునవ్వు వలన ఎర్రదనంతో కలగలసిపోయేటువంటి క్రింది పెదవి గల తల్లీ...

చారువీణాధరే

chAruvINAdharE

అందమైన వీణను చేత ధరించినదానా...

పక్వబింబాధరే

pakvabiMbAdharE

పండిన ఎర్రటి బింబ పండులాంటి పెదవులు కలిగిన ఓ దేవత...

సులలిత-నవయౌవనారంభ-చన్ద్రోదయోద్వేల-లావణ్య-దుగ్ధార్ణవావిర్భవత్-కంబుబింబోకభృత్-కన్ధరే

sulalita-navayauvanAraMbha-chandrOdayOdvEla-lAvaNya-dugdhArNavAvirbhavat-kaMbubiMbOkabhRt-kandharE

నీ సున్నితపు నవ యవనమనే చంద్రుడు ఉదయించగానే, నీ అందము అనే పాల సముద్రపు కెరటాలనుండి వెలువడిన స్వచ్ఛమైన శంఖము వంటి కంఠము కలదానా...

సత్కలామన్దిరే

satkalAmandirE

సర్వ శుభ గుణములకు నిలయమైన ఓ దేవీ...

మన్థరే

mantharE

నిదానమైన, తీరికైన నడవడిక కలిగిన ఓ మాత...

దివ్యరత్నప్రభా-బంధురచ్ఛన్న-హారాదిభూషా-సముద్యోతమానానవద్యాంగశోభే

divyaratnaprabhA-baMdhurachChanna-hArAdibhUShA-samudyOtamAnAnavadyAMgashObhE

నీవు ధరించిన దివ్య రత్నఖచిత ఆభరణాల(బంధురము, చిన్నవీరము, హారములు మొదలగు) వెలుగులో నీ అవయవాలు ప్రకాశించగా, ఎటువంటి లోటూ లేని శరీర శోభ కలిగిన తల్లీ...

శుభే

shubhE

శుభప్రదమైన ఓ దేవత...

రత్నకేయూర-రశ్మిచ్ఛటా-పల్లవ-ప్రోల్లసత్-దోర్లతారాజితే

ratnakEyUra-rashmichChaTA-pallava-prOllasat-dOrlatArAjitE

రత్నాలు పొదిగిన కేయూరాల నుండి వెలువడు కిరణాలతో లేత చిగుళ్ల లాగా ప్రకాశిస్తున్నటువంటి చేతులు కలిగిన తల్లీ...

యోగిభిః పూజితే

yOgibhiH pUjitE

యోగులచే పూజింపబడే మాత...

విశ్వదిఙ్మణ్డలవ్యాప్త-మాణిక్య-తేజస్ఫురత్-కఙ్కణాలంకృతే

vishvadinmaNDalavyApta-mANikya-tEjasphurat-kankaNAlaMkRtE

ఈ సృష్టి లోని అన్ని దిక్కులకూ వ్యాపించేటువంటి తేజోమయమైన మాణిక్యాలు పొదిగిన కంకణములచే అలంకరింపబడిన మాత...

విభ్రమాలంకృతే

vibhramAlaMkRtE

అద్భుతంగా అలంకరించబడిన ఓ తల్లీ...

సాధుభిస్సత్కృతే

sAdhubhissatkRtE

సాధు జనులచే పూజింపబడే ఓ దేవత...

వాసరారంభవేలా-సముజ్జృంభమాణారవిన్ద-ప్రతిద్వన్ద్వి-పాణిద్వయే

vAsarAraMbhavElA-samujjRMbhamANAravinda-pratidvandvi-pANidvayE

తెల్లవారుజామున అప్పుడే వికసించిన తామరపువ్వుల అందంతో పోటీపడే చేతులు గల తల్లీ...

సంతతోద్యద్దయే

saMtatOdyaddayE

ఎల్లప్పుడూ కరుణ ఉప్పొంగే మాత...

అద్వయే

advayE

ద్వందములకు అతీతమైన తల్లీ...

దివ్యరత్నోర్మికా-దీధితిస్తోమ-
సంధ్యాయమానాఙ్గులీపల్లవోద్యన్నఖేన్దుప్రభామణ్డలే

divyaratnOrmikA-dIdhitistOma-
saMdhyAyamAnAngulIpallavOdyannakhEnduprabhAmaNDal
E

దివ్య రత్న కాంతుల సమూహాలతో అలంకరింపబడి, సంధ్యాకాలము వలె, ఉదయించే చంద్రుని ప్రకాశముతో వెలిగే మృదువైన చిగుళ్లవంటి గోరు చివరలు కలిగిన తల్లీ...

సన్నతాఖణ్డలే

sannatAkhaNDalE

అందరిచే నమస్కరింపబడే ఓ దేవత...

చిత్రప్రభామణ్డలే

chitprabhAmaNDalE

చైతన్య ప్రకాశము నీవే అయిన ఓ మాత...

ప్రోల్లసద్కుణ్డలే

prOllasadkuNDalE

శోభాయమానమైన కర్ణ కుండలాలతో అలంకరించబడిన ఓ దేవత...

తారకారాజి-నీకాశ-హారావలి-స్మేర-చారుస్తనాభోగ-భారానమన్మధ్యవల్లీ-వలిచ్ఛేద-వీచీసముల్లాస-సన్దర్శితాకార-సౌన్దర్య-రత్నాకరే

tArakArAji-nIkAsha-hArAvali-smEra-chArustanAbhOga-bhArAnamanmadhyavallI-valichChEda-vIchIsamullAsa-sandarshitAkAra-saundarya-ratnAkarE

నక్షత్రాలవంటి దివ్యమైన మణుల హారాలతో అలంకరింపబడిన అందమైన నీ కుచముల బరువు వలన నీవు కొద్దిగా వంగినప్పుడు అలల లాగా నీ నడుముపై మడతలు ఏర్పడిన రూపముతో కనిపించు చూడచక్కని అందాల సముద్రమా...

వల్లకీభృత్కరే

vallakIbhRtkarE

చేతిలో వీణను పట్టుకుని ఉన్న ఓ తల్లీ...

కిఙ్కర-శ్రీకరే

kinkara-shrIkarE

నిన్ను సేవించే వారికి ఐశ్వర్యాన్ని ప్రసాదించే ఓ దేవత...

హేమకుంభోపమోత్తుఙ్గవక్షోజభారావనమ్రే

hEmakuMbhOpamOttungavakShOjabhArAvanamrE

నిండు బంగారు పాత్రల వంటి వక్షోజాల బరువుతో కొద్దిగా వంగి ఉన్న ఓ మాత...

త్రిలోకావనమ్రే

trilOkAvanamrE

మూడు లోకాలచే నమస్కరింపబబడు ఓ దేవత...

లసద్వృత్త-గమ్భీర-నాభీసరస్తీర-శైవాల-శఙ్కాకర-శ్యామరోమావలీ-భూషణే

lasadvRtta-gambhIra-nAbhIsarastIra-shaivAla-shankAkara-shyAmarOmAvalI-bhUShaNE

లోతైన, అందమైన, గుండ్రటి సరస్సు ఒడ్డున పెరిగిన నునువైన గడ్డి పోచలేమో అన్న అనుమానాన్ని రేకెత్తించే నీ నాభి చుట్టూ ఉన్న నల్లటి వెంట్రుకలతో అలంకరించబడిన ఓ మాత...

మఞ్జుసంభాషణే

manjusaMbhAShaNE

రమ్యమైన వాక్కు గల ఓ దేవీ...

చారుశిఞ్జత్-కటీసూత్ర-నిర్భర్త్సితానంగ-లీలాధను-శ్శిఞ్జినీడంబరే

chArushinjat-kaTIsUtra-nirbhartsitAnaMga-lIlAdhanu-shshinjinIDaMbarE

మన్మథుని ఆటపాటల వింటి ధ్వనులను సైతం తీసి పారేయగలిన అందమైన మొల త్రాటి గంటల శబ్దము కలిగిన ఓ దేవత...

దివ్యరత్నాంబరే

divyaratnAMbarE

దివ్యమైన రత్నాలు పొదిగిన వస్త్రాలు ధరించి ఉన్న ఓ దేవత...

పద్మరాగోల్లసన్మేఖలా-భాస్వర-శ్రోణిశోభాజిత-స్వర్ణభూభృత్తలే

padmarAgOllasanmEkhalA-bhAsvara-shrONishObhAjita-svarNabhUbhRttalE

పద్మరాగముల వడ్డాణముతో అలంకరించబడిన నీ తుంటి విస్తీర్ణము, అందములతో, పసిడి పర్వతపు(మేరు పర్వతపు) విస్తారాన్ని, అందాన్ని సైతం అధిగమించిన దేవి...

చన్ద్రికాశీతలే

chandrikAshItalE

చంద్రుని చల్లదనాన్ని కలిగిన ఓ దేవత...

వికసిత-నవకింశుకాతామ్ర-దివ్యాంశుకచ్ఛన్న-చారూరుశోభా-
పరాభూత-సిన్దూర-శోణాయమానేన్ద్రమాతంగ-హస్తార్గలే

vikasita-navakiMshukAtAmra-divyAMshukachChanna-
chArUrushObhA-parAbhUta-sindUra-
shONAyamAnEndramAtaMga-hastArgalE

అప్పుడే వికసించిన కింశుక పుష్పాల రాగి రంగు వస్త్రాలతో
కప్పబడిన అందమైన నీ తొడల మెరుపుతో సింధూరము అద్దిన
ఇంద్రుని ఐరావతపు తొండము యొక్క అందాన్ని కూడా
ఓడించింన ఓ తల్లీ...

వైభవానర్గలే

vaibhavAnargalE

నీ మహిమకు ఎటువంటి ఆటంకాలూ లేనిదానా...

శ్యామలే

shyAmalE

ముదురు ఆకుపచ్చ, నీల వర్ణమయమైన తల్లీ...

కోమలస్నిగ్ధ-నీలోత్పలోత్పాదితానంగతూణీర-
శఙ్కాకరోదారజంఘాలతే

kOmalasnigdha-nIlOtpalOtpAditAnaMgatUNIra-
shankAkarOdArajaMghAlatE

మృదువైన, తేమతో కూడిన నీలికలువ కాడ వంటి, మన్మథుని అమ్ముల పొద ఏమో అన్నట్టుగా ఉన్న పాదాల పైభాగాము గల తల్లీ...

చారులీలాగతే

chArulIlAgatE

అందమైన, ఉల్లాసభరితమైన నడక కలిగిన ఓ దేవత...

నమ్రదిక్పాల-సీమన్తినీ-కున్తల-స్నిగ్ధ-నీలప్రభాపుఞ్జ-సఞ్జాత-దూర్వాఙ్కురాశంక-సారంగ-సంయోగ-రింఖన్నఖేన్దూజ్జ్వలే

namradikpAla-sImantinI-kuntala-snigdha-nIlaprabhApunja-sanjAta-dUrvAnkurAshaMka-sAraMga-saMyOga-riMkhannakhEndUjjvalE

నీ పాదాలకు మోకరిల్లే దిక్పాలకుల మృదువైన నల్లని కురుల కాంతి పచ్చటి గడ్డి పోచలేమో అన్న సందేహంతో జింకలు దరిచేరిన చంద్రుని వంటి ప్రకాశముగల కాలిగోళ్లు కలదానా...

ప్రోజ్జ్వలే

prOjjvalE

శోభాయమానంగా ప్రకాశించే తల్లీ...

నిర్మలే

nirmalE

అపవిత్రత లేని ఓ దేవత...

ప్రహ్వ-దేవేశ-లక్ష్మీశ-భూతేశ-తోయేశ-వాణీశ-కీనాశ-దైత్యేశ-యక్షేశ-వాయ్వగ్ని-కోటీరమాణిక్య-సంఘృష్ట-బాలాతపోద్దామ-లాక్షారసారుణ్య-తారుణ్య-లక్ష్మీగృహీతాంఘ్రిపద్మే

prahva-dEvEsha-lakShmIsha-bhUtEsha-tOyEsha-vANIsha-kInAsha-daityEsha-yakShEsha-vAyvagni-kOTIramANikya-saMghRShTa-bAlAtapOddAma-lAkShArasAruNya-tAruNya-lakShmIgRhItAMghripadmE

ఇంద్రుడు, విష్ణువు, శివుడు, లోకపాలుడు, బ్రహ్మ, యముడు, కుబేరుడు వంటి దేవతల కిరీటాలపై ఉన్న మాణిక్యాల నుండి వచ్చే కాంతి కిరణాలు తమపై ఉన్న లాక్షారసమును తాకినప్పుడు,  సూర్యుడిలా ప్రకాశించు, లక్ష్మీ దేవి స్వయంగా పట్టు, కమలముల వంటి  పాదాలు కలదానా...

సుపద్మే

supadmE

అందమైన కమలములాంటి ఓ దేవత...

ఉమే

umE

ఉమా అవతారమైన ఓ దేవి...

సురుచిర-నవరత్న-పీఠస్థితే

suruchira-navaratna-pIThasthitE

తొమ్మిది మంగళకరమైన ఆభరణాల అందమైన పీఠముపై నెలకొని ఉన్నదానా...

సుస్థితే

susthitE

సుస్థిరమైన ఓ దేవత...

రత్నపద్మాసనే

ratnapadmAsanE

రత్నములు పొదిగిన కమలముపై కూర్చున్న మాత...

రత్నసింహాసనే

ratnasiMhAsanE

రత్నాల సింహాసనంపై ఆసీనురాలైనదానా...

శంఖపద్మద్వయోపాశ్రితే

shaMkhapadmadvayOpAshritE

శంఖనిధి, పద్మనిధి ఆశ్రయించిన ఓ దేవత...

విశ్రుతే

vishrutE

ప్రసిద్ధి చెందిన ఓ దేవత...

తత్ర విఘ్నేశదుర్గావటుక్షేత్రపాలైర్యుతే

tatra vighnEshadurgAvaTukShEtrapAlairyutE

గణేశుడు, దుర్గ, వటుక-భైరవ మరియు క్షేత్రపాల సమేతురాలైన  ఓ దేవత...

మత్తమాతంగకన్యాసమూహాన్వితే

mattamAtaMgakanyAsamUhAnvitE

మదమున మైమరచిన మాతంగ కన్యలతో కూడిన ఓ దేవి...

మఞ్జులామేనకాద్యంగనామానితే

manjulAmEnakAdyaMganAmAnitE

మంజుల, మేనక మొదలైన దివ్య కన్యలచే పూజింపబడే ఓ దేవత...

భైరవైరష్టభిర్వేష్టితే

bhairavairaShTabhirvEShTitE

అష్ట భైరవులు చుట్టూ కలిగిన ఓ దేవి...

దేవి

dEvi

ఓ దేవత...

వామాదిభి: శక్తిభిః సేవితే

vAmAdibhiH shaktibhiH sEvitE

వామ, జ్యేష్ఠ మొదలైన శక్తులచే సేవింపబడే తల్లీ...

ధాత్రిలక్ష్మ్యాది-శక్త్యష్టకై: సంయుతే

dhAtrilakShmyAdi-shaktyaShTakaiH saMyutE

ధాత్రి, లక్ష్మి మొదలైన అష్టవిధ శక్తులతో కూడిన ఓ దేవత...

మాతృకామణ్డలైర్మణ్డితే

mAtRkAmaNDalairmaNDitE

ఏడు మంది దివ్య మాతృమూర్తుల బృందం చుట్టూ ఉన్న తల్లీ...

యక్షగన్ధర్వ-సిద్ధాంగనామణ్డలైరర్చితే

yakShagandharva-siddhAMganAmaNDalairarchitE

యక్ష, గంధర్వ, సిద్ధుల సమూహాలచే పూజింపబడే ఓ దేవత...

భైరవీసంవృతే

bhairavIsaMvRtE

భైరవీ దేవతలు( యంత్రంలో) చుట్టూ ఉన్నదానా...

పంచబాణాత్మికే

paMchabANAtmikE

ఐదు బాణాల (ఇంద్రియాల) స్వభావం గల తల్లీ...

పంచబాణేన రత్యా చ సంభావితే

paMchabANEna ratyA cha saMbhAvitE

ఐదు బాణాల ప్రభువు (మన్మథుడు) మరియు అతని భార్య రతీదేవి చేత పూజించబడు ఓ దేవత...

ప్రీతిభాజా వసన్తేన చానన్దితే

prItibhAjA vasantEna chAnanditE

నీకు ప్రీతికరమైన వసంతుని(వసంత ఋతువు)తో పాటు ఆనందించే ఓ మాత...

భక్తిభాజాం పరం శ్రేయసే కల్పసే

bhaktibhAjAM paraM shrEyasE kalpasE

నీ పట్ల భక్తి ఉన్నవారికి అత్యంత శ్రేయస్సును కలిగించే ఓ దేవత...

యోగినాం మానసే ద్యోతసే

yOginAM mAnasE dyOtasE

యోగుల మదిలో ప్రకాశించే తల్లీ...

ఛన్దసామోజసా భ్రాజసే

ChandasAmOjasA bhrAjasE

సకల వేదాల శోభతో ప్రకాశించే ఓ దేవత...

గీతవిద్యావినోదాతితృష్ణేన కృష్ణేన-సంపూజ్యసే

gItavidyAvinOdAtitRShNEna kRShNEna-saMpUjyasE

సంగీత కళలను అమితంగా ఇష్టపడే శ్రీకృష్ణునిచే పూజింపబడే ఓ దేవత...

భక్తిమచ్చేతసా వేధసా స్తూయసే

bhaktimachchEtasA vEdhasA stUyasE

నీ భక్తిలో మనస్సు లీనమై ఉన్న బ్రహ్మదేవునిచే స్తుతింపబడు తల్లీ...

విశ్వహృద్యేన వాద్యేన విద్యాధరైర్గీయసే

vishvahRdyEna vAdyEna vidyAdharairgIyasE

అందరి హృదయాలను మంత్రముగ్ధులను చేసే తమ వాయిద్యాలతో విద్యాధరులచే గానం చేయబడు ఓ దేవీ...

శ్రవణహరణ-దక్షిణక్వాణయా వీణయా కిన్నరైర్గీయసే

shravaNaharaNa-dakShiNakvANayA vINayA kinnarairgIyasE

విన్నవారి చెవులను మోహింపచేయగలిగిన కిన్నరుల వీణలచే స్తుతింపబడు ఓ తల్లీ...

యక్షగన్ధర్వసిద్ధాంగనా-మణ్డలైరర్చ్యసే

yakShagandharvasiddhAMganA-maNDalairarchyasE

యక్ష, గంధర్వ, సిద్ధుల సమూహాలచే స్తుతింపబడే తల్లీ...

సర్వసౌభాగ్యవాఞ్ఛావతీభిర్వధూభిస్సురాణాం సమారాధ్యసే

sarvasaubhAgyavAnChAvatIbhirvadhUbhissurANAM samArAdhyasE

సకల సౌభాగ్యాలను కోరు సురుల భార్యలచే పూజింపబడే ఓ దేవత...

సర్వవిద్యావిశేషాత్మకం చాటుగాథాసముచ్చారణం
కణ్ఠమూలోల్లసద్వర్ణరాజిత్రయం
కోమలశ్యామలోదారపక్షద్వయం
తుణ్డశోభాతిదూరీభవత్కింశుకం తం శుకం లాలయన్తీ పరిక్రీడసే ।

sarvavidyAvishEShAtmakaM chATugAthAsamuchchAraNaM
kaNThamUlOllasadvarNarAjitrayaM
kOmalashyAmalOdArapakShadvayaM
tuNDashObhAtidUrIbhavatkiMshukaM taM shukaM lAlayantI parikrIDasE

అన్ని విద్యలయొక్క విశేషమైనటువంటి స్వరూపమైన, సృష్టి రహస్యాలన్నింటినీ పలుకగలిగిన, కంఠం దిగువన మూడు అందమైన రంగుల రేఖలు కలిగిన , రెండు విశాలమైన లేత రెక్కలు, కింశుక పుష్పం యొక్క కాంతిని ఓడించు ఎర్రటి

ముక్కు కలిగిన ఆ దివ్య రాచిలుకును లాలిస్తూ ఆనందించు ఓ తల్లీ...

--------

ఫల శ్రుతిః

phala shrutiH

స్తోత్రము యొక్క ఫలితము

పాణిపద్మద్వయేనాక్షమాలామపిస్ఫాటికీం జ్ఞానసారాత్మకం పుస్తకం చాఙ్కుశం పాశమాబిభ్రతీ యేన సఞ్చిన్త్యసే తస్య వక్త్రాన్తరాత్ గద్యపద్యాత్మికా భారతీ నిస్సరేత్ ।

pANipadmadvayEnAkShamAlAmapisphATikIM jnAnasArAtmakaM pustakaM chAnkushaM pAshamAbibhratI yEna sanchintyasE tasya vaktrAntarAt gadyapadyAtmikA bhAratI nissarEt

రెండు చేతులలో స్వచ్ఛమైన స్ఫటిక మాలను, సమస్త జ్ఞాన సారాన్ని కలిగి ఉన్న పుస్తకాన్ని ధరించి,

మరి రెండు చేతులలో ఒక పాశము, మరియు అంకుశమును పట్టుకుని ఉన్న ఈ నీ రూపంలో ఎవరిచేత ధ్యానించబడతావో, వారి కంఠము నుండి జ్ఞాన దేవత గద్య మరియు పద్యాలు రెండింటి రూపంలోనూ ప్రవహిస్తుంది!

యేన వా యావకాభాకృతిర్భావ్యసే తస్య వశ్యా భవన్తి స్త్రియః పూరుషాః ।

yEna vA yAvakAbhAkRtirbhAvyasE tasya vashyA bhavanti striyaH pUruShAH

ఎవరిచేత నీవు ఎర్రటి కాంతివంతమైన దేహంతో ధ్యానింపబడతావో, అట్టి వ్యక్తికి స్త్రీ పురుషులందరూ వశమౌదురు!

యేన వా శాతకుంభద్యుతిర్భావ్యసే సోఽపి లక్ష్మీసహస్రైః పరిక్రీడతే ।

yEna vA shAtakuMbhadyutirbhAvyasE sOpi lakShmIsahasraiH parikrIDatE

ఎవరిచేత నీవు ప్రకాశించు పసిడి రూపంలో ధ్యానింపబడతావో, అట్టి వ్యక్తి వేలకొలది సంపదలతో ఆనందించును!

కిం న సిద్ధ్యేద్వపుః శ్యామలం కోమలం చన్ద్రచూడాన్వితం తావకం ధ్యాయతః

kiM na siddhyEdvapuH shyAmalaM kOmalaM chandrachUDAnvitaM tAvakaM dhyAyataH

నెలవంకను కిరీటమున ధరించిన నీ నల్లని, మృదువైన రూపమును ధ్యానించు వారికి సిద్ధించనిది ఏమున్నది...

తస్య లీలాసరోవారిధిః

tasya lIlAsarOvAridhiH

తనకు అపారమైన సముద్రము కూడా ఒక చిన్న కొలను,

తస్య కేలీవనం నన్దనం

tasya kElIvanaM nandanaM

తనకు దట్టమైన అరణ్యము కూడా ఒక ఆటల తోట,

తస్య భద్రాసనం భూతలం

tasya bhadrAsanaM bhUtalaM

తనకు ఎత్తు పల్లాల ఈ భూమండలం చక్కని సింహాసనం,

తస్య వాగ్దేవతా కిఙ్కరీ

tasya vAgdEvatA kinkarI

తనకు సరస్వతీ దేవి భృత్యురాలు,

తస్య చాజ్ఞాకరీ శ్రీః స్వయమ్

tasya chAjnAkarI shrIH svayam

తన ఆజ్ఞలను లక్ష్మీ దేవి స్వయముగా చేకూరుస్తుంది !

--------

శరణాగతిః

sharaNAgatiH

శరణాగతి

సర్వతీర్థాత్మికే

sarvatIrthAtmikE

అన్ని తీర్థముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వమన్త్రాత్మికే

sarvamantrAtmikE

అన్ని మంత్రముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వయన్త్రాత్మికే

sarvayantrAtmikE

అన్ని యంత్రముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వతన్త్రాత్మికే

sarvatantrAtmikE

అన్ని తంత్రముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వశక్త్యాత్మికే

sarvashaktyAtmikE

అన్ని శక్తుల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వపీఠాత్మికే

sarvapIThAtmikE

అన్ని పీఠముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వవేదాత్మికే

sarvavEdAtmikE

అన్ని వేదముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వవిద్యాత్మికే

sarvavidyAtmikE

అన్ని విద్యల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వయోగాత్మికే

sarvayOgAtmikE

అన్ని యోగముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వవర్ణాత్మికే

sarvavarNAtmikE

అన్ని వర్ణముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వనాదాత్మికే

sarvanAdAtmikE

అన్ని నాదముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వశబ్దాత్మికే

sarvashabdAtmikE

అన్ని శబ్దముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వదీక్షాత్మికే

sarvadIkShAtmikE

అన్ని దీక్షల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వముద్రాత్మికే

sarvamudrAtmikE

అన్ని ముద్రల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వసర్వాత్మికే

sarvasarvAtmikE

అన్ని పూర్ణత్వముల స్వభావమూ నీవే అయిన ఓ తల్లీ...

సర్వగే

sarvagE

అంతటా వ్యాపించు తల్లీ...

సర్వరూపే

sarvarUpE

సృష్టిలోని అన్ని రూపాలూ నీవే అయిన ఓ తల్లీ...

హే జగన్మాతృకే

hE jaganmAtRkE

జగత్తులన్నింటికీ మాతా...

పాహి మాం పాహి మాం పాహి మాం

pAhi mAM pAhi mAM pAhi mAM

నన్ను రక్షించు! నన్ను రక్షించు! నన్ను రక్షించు!

దేవి తుభ్యం నమో దేవి తుభ్యం నమో దేవి తుభ్యం నమః

dEvi tubhyaM namO dEvi tubhyaM namO dEvi tubhyaM namaH

ఓ దేవీ, నీకు నమస్కారములు! ఓ దేవీ, నీకు నమస్కారములు! ఓ దేవీ, నీకు నమస్కారములు!

---------------------------------------------